
# కాటు!



రచన : శ్రీ గంటేడ గౌరునాయుడు

అది పల్లెటూరు కాదు. అలాగని పట్నమూ కాదు. పట్నం కావడానికి ఆరాటపడుతున్న పల్లెటూరు. ఆ వూళ్ళో కళ్ళిబస్టీలున్నాయి. బ్రాందీషాపులూ వున్నాయి. జూనియర్ కళాశాల వుంది. ఒక సినిమాహాలు కూడా వుంది.

ఇవే కాకుండా అది చిన్న టౌన్ అనిపించుకోడానికి ముఖ్యంగా పోలీస్‌స్టేషన్ వుంది. ఆ పోలీస్‌స్టేషన్‌కో ఎస్సై వున్నాడు. అతగాడు కుర్రవాడే! కానీ నీతిగా, నిజాయితీగా డ్యూటీ చెయ్యాలనుకునే వెర్రివాడు మాత్రం కాదు. అందుకే తనకున్న అధికారాలను వినియోగించుకుంటాడు. కొన్ని కేసులు చూపించాలి కాబట్టి సైకిలుమీద డబుల్సు వెళ్ళేవాళ్ళనూ, సినిమాహాల్లో సిగరెట్లు తాగే వాళ్ళనూ పట్టుకుని కేసులు బుక్‌చేస్తాడు. అలా చేసిందే షావుకారు సుబ్బయ్యపై నమోదు చేసిన కేసు.

సుబ్బయ్య నిరుపేద షావుకారు. తన వూరి యింటి ముందు మంచంవేసి దానిమీద దుప్పటి పరిచి చేగోడీలు, జంతికలు, బీడీలు, అగ్గిపెట్టెలు యిలా చిన్న చిన్న చిల్లర సరుకులు అమ్ముకుంటాడు.

అతని యింటి ముందునుండి ఒక మురికి కాలువా జీవనదిలా ప్రవహిస్తూ వుంటుంది. ఆ మురికి కాలువకు జీవం పోస్తారు. సుబ్బయ్య షావుకారు ఇంటి వరుసలో యింకా ముందున్న భవంతుల్లోని భాగ్యవంతులు! ఆ జీవనది సుబ్బయ్య షావుకారు యింటిముందు ఆగి ఆ వూరి పంచాయితీపాలనా దక్షతకు చిహ్నంగా, చిన్న రిజర్వాయర్‌లా అగుపిస్తుంది!

ఎస్సైగారి బుల్లెట్‌బండి వచ్చి ఆ రిజర్వాయర్‌లో ఆగిపోయింది. ఎస్సైగారికి కోపం వచ్చింది. ఆ కోపంలో షావుకారు సుబ్బయ్య గిలగిలలాడిపోయేడు. మురికి కాలువ ప్రక్క దుకాణం పెట్టి ప్రజారోగ్యాన్ని నష్టపెడుతున్నాడు. అని చెప్పి సుబ్బయ్య షావుకారుపై కేసు బుక్‌చేశాడు. ఎంత మొత్తుకున్నా, ప్రాధేయపడ్డా వినని కుర్ర ఎస్సై అది తన డ్యూటీ అంటూ కేసు బుక్‌చేశాడు.

కోర్టులో తను కట్టబోయే జరిమాను తలంచుకుంటూ లబోదిబో మన్నాడు షావుకారు సుబ్బయ్య.

* * *

మబ్బులు పట్టిన ఆకాశం ముసుగేసుకున్న ముద్దుల గుమ్మలా వుంది. చల్లనిగాలి ప్రియురాలి చెవిలో ప్రియుడి గుసగుసలా వుంది. గాలికి వూగులాడుతున్న చెట్లకొమ్మల సవ్వడి అలసిపోయిన ప్రేయసీ ప్రియుల వూపిరిలా వుంది!

'ఇప్పుడో అమ్మాయుంటే బాగుంటుంది కదూ!' కుర్రఎస్సై మాటలు ముద్దగా వస్తున్నాయి! అతని చేతిలో ఒక బాటిల్ వుంది! ఆ బాటిల్లో అడుగున కొంత ద్రవం వుంది! ఆ ద్రవానికి మనుషుల్ని మత్తులోకి పడద్రోసే శక్తి వుంది! మనుషుల్ని పశువులుగా మార్చే మహిమ వుంది.

'నిజం! అయితే ఏర్పాటు చెయ్యమంటావా!' అతనితో పాటు అమృతపానం చేస్తూన్న ఆ వూరి ప్రెసిడెంటుగారి అబ్బాయి బాబ్జీ కిటికీలోంచి చూశాడు.

వూరి చివర పంటచేను కళ్ళంలో రేకులషెడ్‌లో మధిరను సేవిస్తూ మదవతి కోసం చూస్తూన్నవారికి పైట నిండుగా కప్పుకుని పుస్తకాలు గుండెలకు అదుముకుని కాలేజినుంచి వస్తున్న వందన కనిపించింది.

## 'ఎస్' బీడీల ఎగుమతి




కెనడా, స్విట్జర్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్స్ ఎ హబీబిర్ రహమాన్ అండ్ సన్సు, గుడియాత్తం వారు ఉత్పత్తి చేయు 'ఎస్' బీడీలు ఎగుమతి అవుతున్నాయి. అంతేకాదు. అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనమునకు పెట్టారు. జర్మనీ (లిప్‌జిగ్ ఫైర్) స్వీడన్, బెల్జియం సింగపూరు మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాలలో కూడా వీటిని ప్రవేశపెట్టారు. 'ఎస్' బీడీలకు వారు తయారు చేసిన 20 శాల్తీలు గల సిగరెట్ పెట్టె వంటి పాకెట్లో కొత్త రూపు, అందచందాలు కూడా ఏర్పడ్డాయి.

ఆద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదను నమ్మిక ఏర్పడ్డది. ప్రాచ్య పాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.


చిన్న తుంపర్లుగా పడుతున్న చినుకులు పెద్దవిగా మారబోతుంటే వందన తొందర తొందరగా అడుగులు వేస్తోంది. ఆ తొందర నడకలో ఆమె అందాలు కనువిందు చేస్తున్నాయి. కైపుతోవున్న వాళ్ళకు కసి రేపుతున్నాయి.

ఆమె భుజంపై చేయి పడింది! మరోక్షణంలో రెండు బలమైన చేతుల నడుమ గిలగిలలాడింది! మరి కొద్ది క్షణాల్లో రేకుల షెడ్‌లో...

రెండు పులులమధ్య మేకలా...ఆమె చిగురటాకులా కనిపించింది. భయంతో గొంతు మూగవోయింది.

అరగంట తర్వాత రేకులషెడ్ తలుపు తెరవబడింది. వందన విడువబడింది. కన్నీటి చారికలు, కట్టుకున్న బట్టల పీలికలు, గొంతులో దాగలేక వస్తున్న వెక్కిళ్ళు, రక్కులు పడ్డ చెక్కిళ్ల ఆమె హృదయ విదారకరమైన దుస్థితిని తెలియజేస్తున్నాయి. యిట్లాంటి దుస్సంఘటనలను చూసి ఏమీ చేయలేని ప్రకృతి తనకు చేతనైన పని ఇదొక్కటే నంటూ భోరున ఏడుస్తోంది! కుంటపోతగా కన్నీటి ధారలు కురిపిస్తూ...

వందన తాను చేజార్చుకున్న క్లాసు పుస్తకాలను ఏరుకుని యింటిదారి పట్టింది. భయంతో, బాధతోనూ తానొక పుస్తకం అక్కడే మరిచిపోయిన విషయం ఆమెకు తెలియదు. ఆ నోటు పుస్తకంమీద 'గాంధీగారు' వానలో నాన్తూ, ఆ బురదలోనే చిరునవ్వులు చిందిస్తున్నాడు. కొంతసేపటికి బురదలో మునిగి కనుమరుగయ్యారు.

వాన వెలిసింది! ప్రపంచం ఎప్పట్లాగే వుంది! సుబ్బయ్య షావుకారికి కోర్టునుండి సమన్ వచ్చింది. అతను కోర్టులో మూడువందల రూపాయలు జరిమానా కట్టవలసి వచ్చింది. ఎన్నాళ్లు శ్రమిస్తే మూడు వందలు సంపాదించగలడు తను? ఎన్ని జంతికలు, ఎన్ని చెగోడీలు చేసి అమ్మితే మూడొందలు కూడబెట్టగలడు? అతని కళ్లు కన్నీటితో నిండిపోగా జరిమానా కడుతున్న సమయానికి...

ఇంటి దూలానికి (ఆ యింటికి ఒకే ఒక్క దూలం వుంది అదే యింటి వెన్నుపట్టి) వురితాడు కడుతోంది వందన! ఆమె అమాయక హృదయంలో, ఆ కన్నె మనసులో ఎన్ని కుసుమించని కోరికలో! ఎన్ని అణగారిన

భావాలో! ఎన్ని క్రోధాగ్నిజ్వాలలో ఆరిపోనున్నాయి! ఎన్ని వేదనా సముద్రాలో యింకిపోనున్నాయి.

కోర్టునుండి యింటికి వచ్చిన సుబ్బయ్య షావుకారి యింటి తలుపులు బ్రద్దలుకొట్టి తీసిచూసి అచేతనుడై... నిర్ఘాంతుడై నిలుచుండిపోయాడు. తన కూతురు, తన ముద్దులకూతురు. తన భార్య తన ముగ్గురు పిల్లలకు విషం పెట్టి తాను కొంత తిని చచ్చిపోతే! యీ పేదరికాన్ని విడిచి, ఈ లోకాన్ని విడిచి, పరలోకానికి పారిపోతే బడిలో వుండిపోయి తనకు తోడుగా యీ లోకంలో మిగిలిపోయిన కూతురు వందన...

సుబ్బయ్య షావుకారు హఠాత్తుగా నవ్వడం ప్రారంభించాడు. చుట్టూ గుమికూడిన వారంతా విషయం గ్రహించారు, పిచ్చిగా ఏదో వాగుతున్నాడు అతను.

'అమ్మా వందనా! వెళ్ళిపోయావా? మీ అమ్మ దగ్గరకు వెళ్ళిపోయావా అమ్మా! కట్నం యివ్వలేని నీ నాన్న అసమర్థతకు జాలిపడి నాకు బాధ లేకుండా చేశావా అమ్మా! ఔను మంచిపనే చేశావు. యీ ముదనష్టపు లోకంలో మూలుగుతూ పడివుండేకంటే అదే నయం! హాయిగా వున్నావు. చాలీచాలని కట్నంతో పెళ్ళిచేసుకున్నా అప్పుడు కూడా నీకా చావు తప్పదు కదా! అందుకే మంచి పని చేశావమ్మా వందనా! మంచి నిర్ణయమే తీసుకున్నావు' అతని నవ్వు భయంకరంగా వుంది.

పోలీస్‌స్టేషన్‌లో అభినందన సభ ఏర్పాటుచెయ్యబడింది. ఒక పెద్ద అధికారి కుర్ర ఎస్సైను అభినందిస్తూ అతను చేస్తూన్న పని తీరును, అతని గొప్పతనాన్నీ ప్రశంసిస్తూ ఉపన్యసిస్తూంటే ప్రజలు చప్పట్లు కొడుతున్నారు ఆనందంతో.

ఆ ప్రక్కనే ఆ వూరి ప్రెసిడెంట్ కళ్ళం గేటుముందు వందన వదిలిన నోట్ బుక్ మీద గాంధీగారి బొమ్మ బురదలోంచి కొద్దిగా బయటకు తొంగి చూస్తూ చిరునవ్వులు చిందిస్తూనే వుంది.

అనుక్షణం ఈ దేశంలో న్యాయం నవ్వులపాలౌతూనే వుంది. పోలీస్‌లాఠీ సంపన్నుల కిరాతక చర్యలకు దన్ను కాస్తూనే వుంది. పేదవాడి వీపుపై నాట్యం చేస్తూనే వుంది, భాగ్యవంతులకు పడగెత్తి నీడనిచ్చే పోలీస్ డిపార్ట్‌మెంటు అనే పెను సర్పము దరిద్రనారాయణుల బ్రతుకులపై పడగ తిప్పి కాటువేస్తూనే వుంది!

(ప్రియ పాఠకులారా! 'పోలీస్ పాము' కాటు తిని పిచ్చివాడై పెరిగిన గడ్డంతో, చినిగిన బట్టల్తో, మట్టి కొట్టుకుపోయిన షావుకారు సుబ్బయ్య ఎక్కడో ఒకచోట మీకు కనిపించకపోడు. కనిపిస్తే అతన్ని ఆదరించి ఒక అన్నం ముద్ద ప్రసాదించండి దయతో.)



R.K.S. KNITTINGS TIRUPUR

Regd. No. 342215

మా ప్రత్యేక తయారింపులు :-

* 100% ఫైన్
* పాయల్ ఫైన్
* జిప్సీ ఫైన్
* మైసన్ ఫైన్
* రాకెట్ ఇంటర్‌లాక్
* 100% పాయల్‌కలర్ వెస్ట్స్
* 100% రిబ్ బ్రీఫ్స్
* ట్రంక్స్
* మమతా ఫైన్

Phone : 12016

R. K. S. Knittings

43, Cauvery St. TIRUPUR-638 602.